# [illegible]

## "తారామూర్తి"

కామేశ్వరి అత్త రెండు మూడు ఉత్తరాలు వ్రాసింది దసరా శెలవులకి ఎలాగయినా వీలు చూసుకొని రమ్మని యింతకు పూర్వమూ యిలాగే వ్రాసినా ఏదో సాకుచెప్పేసి, తప్పించేసుకున్నాను యీసారి అలాగ చేసినట్లయితే, ఆ గౌరవం కాస్తా పోగొట్టుకోవడమే అవుతుందనిపించింది నాకు అందుచేత వెళ్లడానికే నిశ్చయించాను పైగా మామయ్యకూడా "ఆ పుస్తకాలు, నాలుగూ అక్కడికే తెచ్చుకున్నట్లయితే బాగుంటుంది తప్పకుండా రా" అన్నాడు సంచారఫలితం లేకుండా పోదు కొంతయినా ప్రపంచజ్ఞానం కల్గుతుందనే ఉద్దేశంతోనే బయలుదేరాను

నాకోసం కామేశ్వరి అత్త గంపెడాశతో చూస్తోంది "యిన్నాళ్ళకు మామయ్యగారి యింటికి రావడానికి తీరిక అయింది కాబోల్సు" అన్నది యింట్లో అడుగుపెట్టగానే, "అందరిలాగానే మీరూ అంటారా అత్తా! ఏదో తీరుబాటు లేక రాలేదు కాని" అని సర్దుకున్నాను అప్పటికి మధ్యాహ్నం పన్నెండుగంటలయింది. యింక భోజనానికి లేద్దాం అనుకున్నాను. యింతలో ఎవరో వడవలోంచి డాబా ఎక్కి వెళ్లిపోతున్నారు

"ఎవరండీ ఆ సిటీపోలీసు ?" అన్నాను, అత్త అందించిన తువ్వాలు తీసుకుంటూ

"గట్టిగా అనకు బాబూ! యింటావిడ. రాక్షసి"

"ఏం ? మీదబడి కరుస్తుందా ?"

"దీనితో నానా బాధలూ పడుతున్నాం అంటే నమ్ము"

"అంటే ?"

'పొద్దున్న లేచిన దగ్గరనుంచి యిల్లు ఖాళీ చేసేమని అలాగే అనకపోయామా యింక తిట్లు"

'ఏడిసింది! రెంటుకంట్రోల్ ఆర్డర్ పెట్టి ఝుణాయిస్తే సరి'

"ఏదో బాధపడుతున్నాం" అని వంటింట్లోకి, భోజనానికి రమ్మన్నది వెళ్లి భోజనం చేసేశాను బియ్యం ఎర్రగా ఉన్నాయి అందుచేత అన్నం కూడా తుల్యమే

"ఏం తెల్లబియ్యం సంపాదించలేకపోయారా మామయ్యా ?" అన్నాను.



"ఏమిటో! తనకి దేనికీ శ్రద్ధ లేదనుకో!"
"  "

"అయినా ఏదో ఆ డిపార్టుమెంటువాళ్లకి పలుకుబడి ఉన్నవాళ్ళకి మంచి కూడు, కడుపునిండా దొరుకుతుంది కాని యిలాంటి అయ్యవారికా బాబూ!"

"అత్తయ్యా! మామయ్యని డబ్బాలు కడుకున్నావే"

యింతలో మామయ్యవచ్చి "అంతేనురా బాబూ! మీ అత్తకి చిన్న కలక్టరు భర్తగా దొరికి ఉండవల్సింది యింకా నయం ఏదో నాతో కాపురంచేస్తోంది" అన్నాడు

"ఊరుకోండి! ఎవరైనా వింటే నవ్వి పోతారు మీరు మీ హాస్యాలూ! ఇలాంటి వా హాస్యాలంటే" అన్నది మజ్జిగ పోస్తూ

భోజనానంతరం నేనూ, మామయ్య, అత్త చాలాసేపు బాతాఖానీవేశాం లోకం అంతా తిరిగిపోయింది ఆ బాతఖానీలో

"యిలాగు చూడరా బాబూ! లోకంలో ఆడదానికి నీతే పోయింది" అంటాడు మామయ్య

అత్తయ్యకూడా "మెట్రిక్" వరకూ చదివినదే గనుక మా మాటల్లో తెలివిగా పాల్గొన్నది

"ఆ సంగతిని నే నొప్పుకోనండి మొగాడయినా ఎంత యిదయినవాడు గనుకనే, దాన్ని లేవదీసుకుపోతున్నాడు" అన్నది

"ఆ భావంతో నేనూ ఏకీభవిస్తా మామయ్యా! రెండు చేతులూ కలుస్తేనే గాని నమస్కారం కాదుగా" అన్నాను

"ఎలాగయినా ఆడది తన మనస్సు కంట్రోల్ చేసుకోవడంలో ఉన్నది"

"ఎలాగ మామయ్యా నువ్వు చెప్పేది! కాళ్లదగ్గరఉన్న లక్ష రూపాయలు ఎలాగ కాలదన్నగలవు"

"అలాంటి త్యాగం ఉన్ననాడే బాగుపడుతుందిరా దేశం స్వార్థం నశించాలి ప్రతీవాడూ గాంధీమహాత్ముడు కావాలి"

నాకు నవ్వు వచ్చింది

"అందరూ గాంధీమహాత్ములయితే, గాంధీతాతకి పేరే రాదు" అన్నాను నవ్వుతూ

"అయితే యింకేం! అత్తా అల్లుడూ ఒకటయిపోయారు" అన్నాడు మంచం వాలుస్తూ.

నేను నిద్రపోవడానికి చాప వేసుకున్నాను

*　　*　　*

ఆ సాయంకాలం కాఫీ తాగేని వీధిలోనికి వెళ్లాను వీధిలోని పరిస్థితులుచూస్తేనాలో నాకే చాలా అసహ్యం, అయిష్టత గలిగినాయి ఎందుచేతనంటే ఏ కోశాన, శుభ్రం అనేటువంటిది లేదక్కడ పురపాలకసంఘం నిద్రపోతోందేమో అనిపిస్తోంది పైగా మొదటి తరగతి పురపాలక సంఘం కూడా కాబోల్సు అయినా యింటి పన్నులు, యివీ, వసూలు చెయ్యడంలో ఉన్న ఉత్సాహం, రోడ్లకంట్రాక్టులలో మిగిలినది కొట్టేయ్యడంలో ఉన్న కార్యదక్షత ప్రజాభ్యుదయానికి, ప్రజానురాగాన్ని చూరగొనడానికి ఉంటే మన దేశం యిలాగుండట మేమిటి కర్మ!



ఆకలేస్తూ ఉంటే కాఫీ హోటల్లో దూరాను కూర్చునేటందుకు చాలా అసహ్యంగా ఉన్నాయి కుర్చీలు ఉన్న వాటిలో మంచివి చూసి ఒక కుర్చీలో కూర్చున్నాను టేబిల్ నిండా నల్లులరక్తం ఉన్నది మూలల్లో యీగలు విపరీతంగా వాలుతున్నాయి ఎవరో సెర్వర్ వచ్చాడు, "ఏమిటి కావాలని" భావనా ప్రపంచంలో నుంచి బయటకు వచ్చి నాకు కావల్సినది ఆర్డర్ చేశాను అరగంటయి నాక తీసుకొచ్చాడు నోట్లోపెట్టుకొంటే వాంతి కూడా వస్తోంది 'ఏందోయి యిక్కడ శుభ్రంగా ఉంచరా? ఎవరూ అడగా అడగరా?"

"ఎన్న సామీ! హెల్త్ ఆఫీసర్ యిక్కడదా ఖాతా ఉండాది ఆయన కన్నా మీకు ఎక్కువ శుభ్రం కావాలిదా?"

నాకు సంగతి అర్థం అయిపోయింది యీ జన్మలో కాదు వచ్చే జన్మలోనైనా ఆ చోటు బాగుండదేమో యింతలో నా పక్కకొచ్చి ఒక లాయరూ, యింకో క్లయంటూ కూర్చున్నారు లాయరుగారు ఏదో తన క్లయింటుని మెప్పించడానికి ప్రయత్నిస్తున్నారు కాని క్లయింటుకి నెత్తి కెక్కలేదు

'అదెట్లా బాబయ్యా! నాకు మేస్ట్రీటు


# ఆంధ్రా క్రాస్‌వర్డ్స
## రాజమంద్రి
★
పజిల్ నెం 6 ఎంట్రీ ఫారములు కావలసినచో 0-1-6 స్టాంపు పంపి
రు 2,500 గెల్వండి ముగింపు తేదీ 19 1-52
ప్రతివూరియందును ఎంట్రీలు కలెక్టుచేయుటకు కలెక్టర్లు కావలెను నేడేవ్రాయండి
(* పజిల్ నెం 8 నుండి రు 3,5000 గెల్వండి)

బాబుకి ఆవు యిచ్చివేసానుగాదా! నేనెట్లా రాజీ పడతాను?' అంటాడు క్లయింటు

"నా మాట విను వాడు గేదె నిచ్చాడుట ఆ లాయరు నాతో చెప్పాడు వాడూ అలాగే అంటాడుట గనుక రాజీ మంచిది' అంటాడు లాయరు నాకుసర్వం అర్థం అయిపోయింది ఒకరి మీద ఒకరు దావా వేసుకొన్నారు మేజిస్ట్రేటుగారికి




ఒకరు ఆవు ఒకరు గేదె యిచ్చుకున్నారు "మీరిద్దరూ రాజీ పడండి" అంటాడు ఆయన కాదంటారు యిద్దరూ

ప్రజాప్రభుత్వంలో ప్రగతి యిలా గున్నది గనుకనే అన్నాడు మా గోపాలం "యీసారి ఎన్నికలలో నా వోటు కాలం తలో వేస్తా"నని బిల్లు చెల్లించగానే, బయట కొచ్చాను ఎవరో ఒక వ్యక్తి యిద్దరు స్త్రీలతో మాట్లాడుతున్నాడు వారి సంభాషణ బట్టి నాకు తేలిందియేమిటీ అంటే అతను ఒక బడి తాలూకు హెడ్మాష్టరనీ, అతని దగ్గర చదువుకుంటున్న అతను రెండవవాడని

"నీ పరీక్ష సంగతి నా పూచీ కానీ ఎవరి దగ్గరా ప్రైవేటు మాత్రం చదవకు రేటు మాత్రం తగ్గించకు!"

"అదేమిటి మాష్టారూ! నలభై కదా"

"నీ ముఖం ఏభైరూపాయిలు"

ఆ అబ్బాయి అడ్వాన్సుగా కాబోలు, రెండు పదు లిస్తున్నాడు

నాకు ఏం అనాలో తోచలేదు యీవిధంగా మన పిల్లల్ని తయారు చేస్తున్నారు తల్లిదండ్రులయితే, ఎలాగో లాగున యిచ్చేస్తున్నారు ఆ సొమ్ము ఎందుచేతనంటే పుత్రుడు ఆ సొమ్ము ప్రైవేటు మాష్టారుకనే చెబుతాడు యింట్లో అదే నమ్ముతారు కాని ఆ హెడ్మాష్టరు అసలు చదువే చెప్పడుగా? యీ విద్యార్థి కారులేం చేస్తున్నారు? తరగతిలో నున్న అంత మందీ ఎలాగ ఉత్తీర్ణులైపోతున్నారు? మీరువ్రాసిన పత్రాలేవి అని అడిగే దాతలు లేరుకాబోలు మన నాయకుల దృష్టిలోమాత్రం పిల్లలు భావిభారతపౌరులు. వాళ్ళ చదువులయితే, యిలాగ తగలడుతున్నాయి

సంస్కారం, సంస్కృతి, అభ్యుదయం కలగవలసిన మన సమాజం నానాటికీ అనుగుణ పడిపోతోంది ఆంధ్రులంటేనే, దేశంలో యితర జాతులవారికి ఏహ్యభావం కల్గిపోయింది యిలాంటి నిజాయితీ గల పెద్దమనుష్యులతో నిండిపోయింది యింక రాష్ట్రం కూడా వస్తే, "దేవరా ఏమి చేయవలయును" అంటే "మంత్రి మన చేయవలయును" అన్న రకపు సామెతలోకి తేల్తుంది

యీవిషయాలు, యీరకమైన మోసాలు నా కళ్లతో నాల్గు ప్రదేశాలలో చూశాను కానీ ఆ ఊళ్ళోవారు మాత్రం నిద్ర పోతున్నారు యిది ఆ ఊరి ఒక్కటికే సంబంధించిన గాధ కాదు మన సమాజపు అధోగతిని మన నైచ్యాన్ని, తెలియజేస్తోంది

యింటికి వెళ్ళేసరికి మామయ్య భోజనానికి సిద్ధంగా ఉన్నాడు యింటికి వెళ్లగానే, భోజనంగురించి నా కోసమే చూస్తున్నట్లు చెప్పింది అత్తయ్య భోజనం దగ్గర నేను చూసిన విషయాలన్నీ చెప్పాను మామయ్యతో నా మాట విన్నతర్వాత మామయ్య ఫక్కున నవ్వాడు

"యింకా నీకు ప్రపంచజ్ఞానం లేదురా బాబూ! యిలాంటివి యీ రోజున లక్షలు కొద్దీ జరుగుతున్నా యి"అని, ఆ ఊళ్ళోనే ఉన్న ఒక ఎమ్ ఎల్ ఎ బహద్దూర్ వారు ఏ విధంగా, సీట్లు దొరకడం కష్టతరం అయినే కళాశాలలలో "అయిదుపులిబుర్రలు" తీసుకొని స్థానం యిప్పిస్తున్నారో మొదలయిన విషయాలన్నీ పూస గుచ్చినట్లు చెప్పాడు "యిదంతా ప్రజాప్రభుత్వంరా బాబూ!"

"అయితే తెలివిని బట్టి, అర్హతలు బట్టి స్థానాలు లేవన్నమాట"అన్నాను

"అది ఆ తెల్ల ధర్మరాజులకే చెల్లింది యిప్పుడంతా బలం ఉన్నవాడు లేనివాని దగ్గర దోచుకోవడం లోనే ఉన్నదిగా గొప్పతనం"

భోజనా లయిపోయాయి నిద్రపోతూ అనుకున్నాను "యిలాంటి ఘోరాలు జరు


## శతమూలికాది లేహ్యము


లోహాభ్రకసింధూరములతో సహా సేవించిన సమస్తసుఖవ్యాధులు, ఎముక తెలుపు మచ్చలును, గ్లాని నపుంసకత్వము నివారించి వీర్యవృద్ధి, బలము, నరముల పటుత్వము కలుగజేయును స్త్రీలయిబుతుశూలలు, కుసుమరోగములు, నష్టసంతానము నివారించి మంచిసంతానము కలుగజేయును 40 దినములకు మందు రు 18

## భుజంగరావ్వైద్యశాల

కాశ్శరేవు, తూర్పు గోదావరి జిల్లా



## అతి చౌకధర - 5 ఏండ్లు గ్యారంటి



| | | | | |
|---|---|---|---|---|
| 5 | జూయల్ | 20/- | రోల్డుగోల్డు | 25/- |
| 7 | ,, | 30/- | ,, | 35/- |
| 15 | ,, | 34/- | ,, | 44/- |

పోస్టేజి, ప్యాకింగు రు 1/-
అదనం 2 చాచీలకు ఉచితం.

G W COMPANY, (AW)
Post Box 6843, Calcutta 7

గుతున్నాయి గనుకనే,- ఎంత తెలివైనవాడయినా గుప్తకి స్థానం దొరకలేదు"అని మామయ్య చెప్పినట్లు అంతా దోపిడితో ఉన్నది అందుకే శ్రీశ్రీ అన్నాడు

"నరజాతి చరిత్ర సమస్తం

దరిద్రులను కాల్చుకు తినడం"అని

ఆ మర్నాడు ఉదయాన్నే లేచి కాఫీ తాగేసిన తర్వాత వీధిలోకి వెళ్లాను తిరిగొచ్చేసరికి యింట్లో దెబ్బలాట జరుగుతోంది అంది కేవలం మాత్రం, భార్యాభర్తలదే! అత్తకి మామయ్యకి మధ్య వాగ్వివాదం జరుగుతోంది యింతకీ జరిగిన సంగతి యిది ఆ రోజు ఆదివారం కావడం మూలాన మామయ్యకి శలవు యిల్లు శుభ్రముగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఏట్లుదులుపుతున్నాడు పోనీ ఎలాగో చేసిన పని చేశాడా, ఊరుకోరాదూ? అది లేదు అసలు స్వతహాగా, అత్తయ్యని ఏడ్పించటంలో ప్రవీణుడు మామయ్య

"ఒళ్లు శుభ్రంతో యిల్లు శుభ్రం కూడా ఉండాలి ఎంతసేపూ సబ్బుతో, తోమేయడం, యిల్లు కూడా ఆ శుభ్రంతో ఉంటే బాగుంటును"

"పోనీండి ఏదో యిల్లు మీరే బాగుచేస్తున్నారు"

"లేకపోతే నువ్వే కాబోల్సు, ఒక్కనాడు నీ చేతులతో ఏట్లు దులిపావా?"

"చెప్పేనుకదూ మీరే బాగుచేస్తున్నారని"

"ఆఁ యింటిశుభ్రం ఆడదానిదా మొగాడిదా"

"సమయానుకూలంగా యిద్దరిదీను"

"అయితే యింకేం నువ్వు వీధిలోకూర్చో నేను గిన్నె పొయ్యిమీద ఎక్కిస్తాను"

"అయినా అసలు నాల్గు సంవత్సరాలబట్టి మీ దగ్గర ఉండటం మూలాని, మీకు నామీద గౌరవం లేకుండా పోయింది"

"పోనీ రక్షించావు అదే నేనూ చూస్తున్నాను"

యీ విధంగా సాగుతోంది ఘాటుగా అత్తయ్య కోపంతో, యిల్లు కడిగేసింది, నీళ్ళనీ తానే తోడింది

నీళ్లు తోడుతూ ఉంటే నేను వెళ్లాను అత్తయ్యతోడుతూ ఏవో వర్ణించుకున్నది నేను అన్నాను ఆవిడతో

"పోనీ మామయ్యతో మీ కేమిటి! అన్నావే అనుకోండి మీరయినా శాంతించరాదా?"

"అలాగ అణిగిఉండబట్టే యిన్నాళ్ళూ యిలా సాగింది చాలుబాబూ చాలు ఆభరణాలూ, అందెలూ పెట్టకపోయినా, యీ మాటలు చాలు"

"పోనీ ఊరుకుందురూ!"

"నీకు తెలీదు లేరా! ఊరుకో! యీ యింట్లో యింక ఉండి లాభం లేదు చాకిరీ చెయ్యడానికే వచ్చామా?"

"ఎవరికి చేస్తున్నారు? మీ కుమార్తెకి, భర్తకి, అంతేగా"

"ఔను అందరి అవుసరాలు, తీరుస్తే యింత ముద్దు పడేస్తున్నారు యీ మాత్రం ఘనకార్యానికే, కదూ యిన్ని మాటలు!"

యింక యీవిడతో వాదించి ఫలితం లేదని నాకు తట్టింది

"అయినా మీ దగ్గర స్వతంత్రం తీసుకోబట్టి అన్నాడు యింకొకర్ని అనగలడా?"

"అంటే ఎవరు పడతారు?"

నేను యింట్లోకి వెళ్ళిపోయాను మామయ్య దగ్గరకి

"పోనీ! ఆడదని ఊరుకోరాదా?" అన్నాను

"ఎలాగయినా దానికి బుర్ర తిరుగుతోందిరా! ఏదో వాళ్లింటికి వెళ్లిపోతుందట పోనీ నాల్గు నెలలు! తిక్క తిరుగుతుంది"

యిద్దరూ పూర్తిగా వేడెక్కిపోయారు యింక లాభం లేదనుకున్నాను

యింతలో భోజనాల సమయం అయింది అంతా లేచాం అత్తయ్యమీద కోపంకొద్దీ మామయ్య కేవలం మజ్జిగఅన్నం తినేసి లేచిపోయాడు అత్తయ్య అసలు భోజనం మానేసింది మధ్యని యీ విషయం నాకు బాధ కల్గించింది మధ్యాహ్నం మామయ్య స్వహస్తాలతోనే, కాఫీ కాచుకొని త్రాగాడు నాకు నవ్వొచ్చింది

"నువ్వు దీన్ని వాళ్ల ఊరు తీసుకువెళ్లు" అన్నాడు

"చూస్తాను"అన్నాను పోనీ రెండురోజులు చూడవచ్చు గదా అని

అందరమూ రాత్రి భోజనం చేసేశాము అత్తయ్య తిన్నదన్న పేరే కాని, ఏదో కక్కుర్తి పడ్డది

ఆ రాత్రి మామూలుగా నా స్థలంలో పడుక్కున్నాను మంచినీళ్లు తాగుదామని లేచాను రాత్రి పదకొండు, పన్నెండయి ఉంటుంది గదిలో మాటలు వినవస్తున్నాయి

"ఏదో కోపం కొద్దీ అనేశాను కాని నీ మీద నాకు కక్షా?" మొగగొంతుక అన్నది

"నాకు మాత్రం ఆ సంగతి తెలీదా! నేనూ అంతే" ఆడగొంతుక అన్నది

'నిన్ను కాకపోతే ఎవర్ని అనగలను అంత స్వతంత్రంగా! ఎప్పుడెళ్తావు రెండు రోజులు మీవాళ్ళ యింటికి"

"మిమ్మల్ని వదిలేశా! అబ్బే"

నా గుండెలో రాయి పడింది

మెల్లగా గోమతెరలో దూరాను అయితే బెంగుళూరు ప్రయాణం అబద్ధం! యిదంతా మోసం! అందుకే ఆలుమగల కయ్యాలు "అద్దంమీద ఆవగింజ అంటారు!

* * * *

జరిగిన సంగతులన్నీ నెమరువేసుకుంటూ మర్నాడు రైలెక్కాను ఎలాగయినా, దేశాంతరం వెళ్ళడం, విజ్ఞానం ఆర్జించడం జరిగింది ★

ధాతువర్ధని

ఉత్సాహమునకు ఎంతో స్థిరమైన కాళ్లు నొప్పులు బలహీనత గుండెదడ మేహములు నిర్మూలించి అతిమాత్రం పెం పొందించి ఇంద్రియములు వృద్ధిపరచి అధిక సంభోగశక్తినిచ్చును సీసా రు 4-12 వి పి రు 0-14-0

వైద్య గూబగుంట సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసన్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ 2
(అన్ని చోట్ల దొరుకును)

ఒక గంటలో యౌవ్వనము
కామ స్తంభన
ధాతుపుష్టి సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది విరాగిచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము నిచ్చును రు 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు మద్రాసు
బెజవాడ-శ్రీనివాస మెడికల్ హాల్పు పార్కు రోడ్డు రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో మెయిన్ రోడ్డు నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో, రాజమండ్రి

చదవండి తెనుగు మాస పత్రిక
జయభారత్
— ఎడిటర్ చక్రవర్తి వెంకటేశ్వరరావు
మేనేజర్ వైజాగ్-4